క్లుప్తంగా

మద్దతు ధర పొందాలి

పెనుబల్లి: రైతులు తమ పంటను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి అన్నారు. శనివారం మండలంలోని మండాలపాడు, ఏరుగట్ల గ్రామాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజా ప్రభాకర్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం బయ్యన్నగూడెం పంచాయతీ పరిధిలోని నాయకులగూడెంలో సన్న బియ్యం గిరిజన లబ్ధిదారుడు యాసా వెంకటేశ్వరరావు ఇంట్లో భోజనం చేశారు. బయ్యన్నగూడెం, ఏరుగట్ల, మండాలపాడు, కారాయిగూడెం గ్రామాల్లో జైబాపు, జైభీమ్, జైసంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో వెలుగులు..

వేంసూరు: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి అన్నారు. శనివారం వేంసూరు రైతు వేదికలో 54మందికి 19.39 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, రాఘవరెడ్డి, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

కిరాణా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కిరాణా మర్చంట్ల నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న సంఘం బాధ్యులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి కిరాణా అండ్ జాగీర్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నడిపల్లి లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా వేముల శ్రీనివాసరావు, కోశాధికారిగా కంభంపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బచ్చు ధర్మారావు, సహాయ కార్యదర్శిగా గంగిశెట్టి ఉమామహేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

ఘనంగా హనుమాన్ జయంతి



కారేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కారేపల్లి: కారేపల్లిలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి పురవీధుల్లో హిందువులు కాషాయ జెండాలు చేబూని, బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయ స్వామి, పెద్దమ్మతల్లి, శ్రీషిరిడీ సాయిబాబా, శ్రీవిఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి దేవస్థానాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంగన్‌వాడీల్లో గర్భిణులకు సీమంతాలు

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం టీచర్ కట్టా నిర్మల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా ముద్దునూరు సెక్టార్ సూపర్ వైజర్ రత్నకుమారి మాట్లాడుతూ.. గర్భిణులు పాలు, గుడ్లు, ఆకు కూరలు, వంటి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..



అన్నారుగూడెంలో విద్యుత్ ఎస్ఈ శ్రీనివాసచారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంలో సాయిబాబా ఆలయంలో శనివారం విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారిని బీజేపీ నాయకుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. స్వగ్రామమైన అన్నారుగూడెం రుణం తీర్చుకుటానని తెలిపారు. తాను పుట్టిన ఊరికోసం తనవంతు సహాయసహకారాలు అందిస్తానన్నారు. గ్రామంలో కరెంట్ సమస్యను ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం గ్రామంలోని అంకమ్మ దేవాలయంలో అమ్మవార్లను దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంకమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రమేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టుబట్టారు.. కొలువు కొట్టారు

- గ్రూప్–1లో ప్రతిభ కనబర్చి ఉద్యోగానికి ఎంపికైన తల్లాడ వాసులు
- గ్రూప్–2, 3లో మల్లవరం నుంచి ఇద్దరు..
- మహిళా శిశు అభివృద్ధి శాఖలో మంగాపురానికి స్థానం



ప్రభుత్వ కొలువు సాధించిన గోపిశెట్టి సుస్మిత, చింతా రాహుల్, దుగ్గిదేవర వెంకటేశ్వరరావు, కటికి ఉపేంద్రను సన్మానిస్తున్న దృశ్యం (ఫైల్)

సండే స్పెషల్

పోటీతత్వం విపరీతంగా పెరిగింది. అయినా వారు వెనక్కి తగ్గలేదు. లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల వారిని ముందుకు తీసుకెళ్లింది. ప్రభుత్వ కొలువు సాధించాలనే వారి ధృడ సంకల్పం ఫలించింది. వరుసగా విడుదలైన గ్రూప్–1, 2, 3 ఫలితాల్లో తల్లాడ మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు మెరుగైన ర్యాంకుతో కొలువులు కొట్టారు. మహిళా శిశు అభివృద్ధి శాఖలో గ్రేడ్–2 సూపర్ వైజర్‌గా మంగాపురానికి చెందిన నవ్య విజయం సాధించింది. దీంతో వారిని పలువురు సత్కరించడంతో పాటు అభినందనలు తెలిపారు.

– తల్లాడ

జీఎస్‌టీయూలో ఉద్యోగం చేస్తూనే..

తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె సుస్మిత గ్రూప్–1లో 464.5 మార్కులు సాధించి జోన్‌లో 132వ ర్యాంక్ సాధించింది. సుస్మిత గ్రూప్–3, 4లో కూడా తన ప్రతిభను చాటుకొని ఉద్యోగానికి అర్హత సాధించింది. ప్రస్తుతం జీఎస్‌టీయూలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్న ఆమె గ్రూప్–1లో ప్రతిభ చూపి అసిస్టెంట్ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికైంది.

పట్టుదలతో చదివి..

తల్లాడకు చెందిన చింతా రాహుల్ గ్రూప్–1లో 467 మార్కులు సాధించి జోన్‌లో 115వ ర్యాంకు సాధించారు. తండ్రి చింతా రాజు ఉపాధ్యాయ వృత్తిలో ఉండగా, తల్లి చంద్రకళ గృహిణి. తనతో పాటు చదివిన స్నేహితులు ఉద్యోగం పొందారని.. తాను కూడా మంచి ఉద్యోగం సాధించాలని, పట్టుదలతో చదివి నేడు డీఎస్పీ స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యాడు.

నాలుగు ఉద్యోగాలు సాధించిన వెంకటేశ్వరరావు..

తాజాగా ప్రకటించిన గ్రూప్–2లో మల్లవరంకు చెందిన దుగ్గిదేవర వెంకటేశ్వరరావు జోన్‌లో 20వ ర్యాంక్ సాధించాడు. చిన్నతనంలోనే తండ్రి కాలేశ్వరరావు మృతి చెందగా.. తల్లి ప్రోత్సాహంతో కష్టపడి చదివి కొలువు సాధించాడు. అంతకు ముందే గ్రామ కార్యదర్శిగా, ఆ తర్వాత ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా, విద్యుత్ శాఖలో జేఏఓగా.. నాలుగు ఉద్యోగాలు సాధించి గ్రామానికే ఆదర్శంగా నిలిచాడు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదులుకుని..

మల్లవరంకు చెందిన కటికి ఉపేంద్ర సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చినా.. వదులుకొని ప్రభుత్వ కొలువుపై దృష్టి సారించి విజయం సాధించాడు. తండ్రి చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు మృతి చెందగా.. తల్లి ప్రోత్సాహంతో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కోరుకున్న తన తల్లి కలను నిజం చేశాడు. గ్రూప్–3లో 384వ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు.

భర్త ప్రోత్సాహంతో..



గాదె నవ్య

మంగాపురానికి చెందిన గాదె నవ్య వివాహమై పిల్లలు ఉన్నారు. భర్త కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. భర్త ప్రోత్సాహంతో మంచిగా చదివి మహిళా శిశు అభివృద్ధి శాఖలో జోన్‌లో 9వ ర్యాంక్ సాధించి గ్రేడ్–1 సూర్‌వైజర్‌గా ఎంపికైంది. అయితే ఆమె ఇంతకు ముందు ఇదేశాఖలో నిర్వహించిన పరీక్షలో చైల్డ్ హోమ్‌లో సూపరింటెండెంట్‌గా ఉద్యోగం సాధించింది.

అనారోగ్యాన్ని జయించి ఐదు ఉద్యోగాలు..



తల్లిదండ్రులు, చెల్లితో జ్యోతి శిరీష (ఎడమ చివరి)

వైరా: పేదరికం, అనారోగ్యం వెంటాడినా ఐదు ఉద్యోగాలు సాధించి శభాష్ అనిపించుకుంటోంది తల్లాడ మండలం మిట్టపల్లికి చెందిన జ్యోతి శిరీష. మిట్టపల్లికి చెందిన జంగం పోలు – శారా దంపతులకు ఇద్దరు కూతుళ్లు. ఇందులో పెద్ద కుమార్తె జ్యోతిశిరీష 1–5వ తరగతి వరకు సెయింట్‌ఆన్స్ పాఠశాలలో, 6 – 10 వరకు ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివింది. ఆతర్వాత ఇంటర్ వైరాలోని ప్రైవేట్ కళాశాలలో, డిగ్రీ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పూర్తి చేశాక పీజీ, బిఈడీ హైదరాబాద్‌లో చదివింది. ఆమె తండ్రి పోలు సుతారి మేస్త్రీ, తల్లి శారా కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. అయినా జ్యోతిశిరీష, మరో కుమారె స్పందనకు ఉన్నత భవిష్యత్ అందించాలని ఆశించారు. కానీ జ్యోతిశిరీషకు సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి ఉందని తేలడంతో ఆవేదన చెందారు. అయినప్పటికీ తరచుగా రక్తం ఎక్కించుకుంటూనే ఆమె తెలంగాణ స్టడీ సర్కిల్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమైంది. తొలుత 2024 లో గ్రూప్–4 ఫలితాల్లో, అదే ఏడాది గురుకుల పాఠశాలలో టీజీటీగా ఉద్యోగం సాధించింది. అనంతరం డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో సోషల్ ఉపాధ్యాయినిగా వైరాలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోస్టింగ్ వచ్చింది. ఆ ఉద్యోగం చేస్తూనే ఈ ఏడాది మార్చి 19న విడుదలైన ఫలితాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా ఎంపికైంది. ఆతర్వాత గ్రూప్–1ల్లో రాష్ట్ర స్థాయి 604, మల్టీ జోన్‌లో 159వ ర్యాంకు సాధించడం విశేషం. గ్రూప్–1 ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు సిద్ధమై అంతిమ లక్ష్యాన్ని చేరుకుంటానని జ్యోతిశిరీష ఆత్మవిశ్వాసంతో వెల్లడించింది. కాగా, జ్యోతి శిరీషను శనివారరం పీఆర్‌టీయూ సత్కరించారు. జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనారోగ్యం, పేదరికాన్ని ఎదిరించి ఉన్నత ఉద్యోగం సాధించిన జ్యోతిశిరీష అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.సత్యనారాయణ, వెలిశెట్టి నరసింహారావు, గోవర్ధన్‌రెడ్డి, నాగబత్తిని స్వప్న, ప్రేమ్‌లీలా, విజయ్ అమృతరాజ్, కట్టా శేఖర్, హెచ్‌ఎం మల్లీశ్వరి పాల్గొన్నారు.

వైద్యసేవలు మెరుగుపర్చండి..



ఆస్పత్రిలో రోగులకు అందించే ఆహారం రుచి చూస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: వైద్యులు సమయపాలన పాటించటం లేదు.. రోగులపై వైద్య సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారు.. ఇకనైనా వైద్యసేవలు మెరుగుపర్చాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశించారు. స్థానిక ఏరియా ప్రభుత్వాస్పత్రిలో శనివారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఇంతమంది వైద్యులు ఉన్నా.. నెలకు 21 డెలివరీలేనా.. పనితీరు ఏమీ బాగాలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెనుబల్లి ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ ఒక్కరే ఉన్నారని.. ఇక్కడి గైనకాలజిస్టును పెనుబల్లికి డిప్యూటేషన్‌పై పంపించాలని ఆదేశించారు. రాత్రి వేళలో వచ్చే రోగులకు నర్సింగ్ సిబ్బంది ప్రైవేట్‌కు వెళ్లాలని చెబుతున్నట్లు రోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని.. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. గంతంలో కూడా ఇదే విషయాన్ని చెప్పినా ఇలానే ఉన్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది భర్తీ కోసం ప్రభుత్వానికి తీర్మానం పంపామన్నారు. ముందుగా ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి.. రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ జయలక్ష్మి, ఎన్ఎస్ రామలక్ష్మి, శారద, హసాన్‌బీ, హైమావతి, అభివృద్ధి కమిటీ సభ్యులు ఫయాజ్ అలీ, సాంబశివరావు, కుమారి, సామేలు, నర్సింహారావు, కమల్‌పాషా, చెన్నారావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ఎర్రుపాలెం: మండలంలోని ఇటీవల ఈదురు గాలులతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మండల కమిటీ అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ పిలుపు మేరకు గావ్ ఛలో – బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లోని పార్టీ బూత్ కమిటీలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేసే దిశగా పోరాడాలన్నారు. నాయకులు రవి, కష్టారెడ్డి, శ్రీహరి, రంగారావు తదితరులున్నారు.


పెంచిన ధరలు తగ్గించాలి



సత్తుపల్లిరూరల్: నిరసనలో సీపీఎం నాయకులు

ఎర్రుపాలెం/సత్తుపల్లిరూరల్: పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్, దివ్వెల వీరయ్య తెలిపారు. శనివారం ఎర్రుపాలెం మండలంలోని రింగ్ సెంటర్‌లో, సత్తుపల్లిరూరల్‌లోని సిద్ధారంగ్రామంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం గ్యాస్‌సిలిండర్‌పై రూ.50, పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం రూ.2లు పెంచడం సరికాదని, పేదలపై భారం మోపి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చుతుందన్నారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యంగా శాంతియుతంగా తాము చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు మద్దాల ప్రభాకర్‌రావు, జాజిరి జ్యోతి, నాయకులు పెద్ద కోటేశ్వరరావు, బసవయ్య, హనుమంతరావు, సంజీవరావు, వెంకట్రామయ్య, వెంకటేశ్వర్లు, రాములు, కృష్ణ, సంయుక్త, నిర్మల, రేసు లక్ష్మి, గంగులు, వెంకటేశ్వరరావు, తిరుపతమ్మ, వెంకటలక్ష్మి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయాలి



వైరా: నిరసన తెలుపుతున్న సీపీఐ, ముస్లిం నాయకులు

వైరా: ముస్లిం మైనార్టీలను అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు పేర్కొన్నారు. శనివారం వైరాలో బిల్లు రద్దు చేయాలని కోరుతూ.. సీపీఐ ఆధ్వర్యంలో ముస్లింలు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి ప్రధాని నరేంద్ర మోదీ తూట్లు పొడిచి మనువాద సిద్ధాంతాన్నిపెట్టి లౌకిక వాదాన్ని దెబ్బతీయాలని చూస్తున్నాడన్నారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరావు, కొండా, రామకృష్ణ, షరీఫ్, మధు, రాంబాబు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

బోనకల్: రాజ్యాంగంపై వక్ఫ్‌బిల్లులతో బీజేపీ దాడి చేస్తుందని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు విమర్శించారు. ఈ సందర్భంగా వైరా – మధిర ప్రధాన రహదారిపై శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసరావు, రామకృష్ణ, నిజాం, సుబానీ, పెంట్‌సాహెబ్, తోటపల్లి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న బొంతు రాంబాబు

కొణిజర్ల: వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని జాతీయ స్థాయిలో రైతు ఉద్యమంలో రైతులు భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పిలుపునిచ్చారు. అఖిల భారత్ కిసాన్ సభ (ఏఐకేఎస్) 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సింగరాయపాలెంలో శనివారం జెండా పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు కృష్ణార్జునరావు, నాగేశ్వరరావు, వెంకటి, రామారావు, రోషన్ బేగ్, మధు, నాగేశ్వరరావు, రామయ్య, భిక్షం, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గడువు పెంచాలి

ఎర్రుపాలెం: సర్వర్ సమస్య వలన లబ్ధిదారులు రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోలేకపోతున్నందున ప్రభుత్వం గడువు పెంచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, మండల కమిటీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలకేంద్రలోని మీసేవా కార్యాలయానికి వెళ్లి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు.

తెలంగాణతో బీఆర్‌ఎస్‌ది పేగుబంధం..



సత్తుపల్లి: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

సత్తుపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని... బీఆర్‌ఎస్‌ను ఓడించి పడుతున్న బాధపై ప్రజల్లో చర్చ జరుగుతోందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లిలో శనివారం జరిగిన బీఆర్‌ఎస్ మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న జరగనున్న పార్టీ రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించిన సండ్ర.. సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణకు బీఆర్‌ఎస్ పార్టీతో పేగుబంధం ఉందని తెలిపారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు అన్ని పథకాలు సక్రమంగా అమలుకాగా, ప్రస్తుత ప్రభుత్వం వాయిదాలతో కాలం గడుపుతోందని విమర్శించారు. సత్తుపల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మించి ఏడాది కావొస్తున్నా ప్రారంభించకపోగా, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారన్నారు. అంతేకాక కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం, సింగరేణి డీఎంఎఫ్ నిధుల పక్కదారి, జీపీల్లో అస్తవ్యస్తంగా మారిన పాలనపై ప్రజలు ఆందోళన చెందుతున్నారని సండ్ర తెలిపారు. బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, ఎస్.కే.రఫీ, నాయకులు శీలపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దొడ్డా శంకర్‌రావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, మాదిరాజు వాసు, ఎస్.కే.అయూబ్ పాషా పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవంపై ప్రచారం..

మధిర: బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా ఈ నెల 27న నిర్వహించే వరంగల్ సభను జయప్రదం చేయాలని కోరుతూ.. శనివారం మండలంలోని సిరిపురంలో వాల్‌రైటింగ్‌ను మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, వేణు, నాగేశ్వరరావు, బుచ్చయ్య, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ నిర్మించాలి



ధర్నా చేస్తున్న అఖిలపక్ష నేతలు

మధిర: మధిరలో రైల్వే ట్రాక్ పై రైల్వే అండర్ పాస్ నిర్మించాలని శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రైల్వే గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మదుపల్లి గోపాలరావు మాట్లాడుతూ.. రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండు భాగాలుగా విభజిస్తుందని ట్రాక్ ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. పనుల నిమిత్తం గ్రామాల నుండి వచ్చే వేలమంది ప్రజలు రైల్వే ట్రాక్ దాటుతుంటారని తెలిపారు. రైల్వే ట్రాక్‌పై అండర్ ప్రాసెసర్ నిర్మించాలని.. అంతవరకు ప్రస్తుతం ఉన్న బాటను మూసి వేయొద్దని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైల్వే ఏఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడుతూ.. రైల్వే గేటు వద్ద మూడు అడుగుల దారి వదిలి ప్రహరీ నిర్మిస్తామని అఖిలపక్ష నాయకులకు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బెజవాడ రవిబాబు, సూరంశెట్టి కిషోర్, మల్లాది హనుమంతరావు, అఖిలపక్షం నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

వెలగొండ వేంకటేశ్వరస్వామి కల్యాణం



అమ్మపేటలోని వెలగొండ వేంకటేశ్వరస్వామి కల్యాణ క్రతువును నిర్వహిస్తున్న అర్చకులు

ముదిగొండ: మండలంలోని అమ్మపేటలో శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణం మహోత్సవం శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఆలయంలో ఉదయం బిందెతీర్థం, విశేష స్నపన, సహస్రనామాచర్చనలు, బలిహరణ, నిత్యహోమం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. ఆలయం ఎదుట మండపంలో స్వామివారికి అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులు, వెంకటరమణాచార్యులు, పద్మనాభాచార్యులు, పవనాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ క్రతువును నిర్వహించగా.. పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజలు చేశారు.

నాగులవంచ శివాలయంలో శివపార్వతుల..

చింతకాని: మండలంలోని నాగులవంచ శివాలయంలో శివపార్వతుల కల్యాణాన్ని శనివారం రాత్రి ఆలయ అర్చకులు దాములూరి వెంకటేశ్వర శర్మ, నాగేంద్ర శర్మ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. చుట్టుపక్కల గ్రామాలైన పాతర్లపాడు, మత్కేపల్లి, తిరుమలాపురం, సీతంపేట, చిన్నమండవ, నాగులవంచ రైల్వేకాలనీ, జగన్నాధపురం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

చింతకాని: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నందున రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని నాగులవంచలోని ఫంక్షన్‌హాల్లో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధేయ మార్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తుందని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరభద్రం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం గ్రామంలో..



లక్ష్మీపురంలో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

బోనకల్: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం జైబాపూ, జైబీమ్, జైసంవిదాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు పాదయాత్ర నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిశోర్, సుధీర్‌బాబు, రామకోటేశ్వరరావు, నర్సయ్యశాస్త్రి, కోటేశ్వరరావు, జనప్రియకుమార్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆహార పొట్లాలు పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గీతా మందిరంలో గల శ్రీపార్థసారథిస్వామి ఆలయంలో శనివారం స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు, విజయదుర్గ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం

తల్లాడ: మండలంలోని రేజర్లలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తెలగవరంలో బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను సన్మానించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేశారు. తల్లాడలో రేషన్ షాపును తనిఖీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, చల్లా నాగులు, సంగీతం సాయిచంద్, ఉద్దగిరి రామారావు, నరేష్ పాల్గొన్నారు.

నేడు జీపీ వర్కర్ల సమావేశం

కల్లూరు: కల్లూరులోని రైతు వేదికలో ఆదివారం ఉదయం 11 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని యూనియన్ నాయకులు రాజశేఖర్, ఇమ్మడి రామకృష్ణలు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరు అవుతారని, కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

సీపీఎం సీనియర్ నాయకుడు మృతి

కొణిజర్ల: కొణిజర్లకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు వెంకటేశ్వర్లు శనివారం రాత్రి మృతి చెందాడు. ఆయన గత కొంతకాలంగా పెరాలసిస్‌తో బాధపడుతున్నాడు. ఆయన మరణవార్త తెలుసుకున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు.. మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని పల్లిపాడులో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించిన సీపీఎం నాయకడు శేషయ్య మృతి చెందడంతో సంతాపం ప్రకటించారు. మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.

నివాళి..

పెనుబల్లి: వీయంబంజర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వంశీ.. గత సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. శనివారం వీయంబంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు రామారావు, వీరస్వామి, సోమ్లానాయక్, సైదారావు, రాము, శ్రీనివాస్, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.